RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే
దిన పత్రిక




ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 253
శుక్రవారం, ఆగస్టు 28, 2026 , పేజీలు - 4 వెల : 2/-

### రాఖీ పౌర్ణమి సందర్భంగా
## 5,000 ప్రత్యేక బస్సులు..
### రద్దీకి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు: మంత్రి పొన్నం



**హైదరాబాద్, ఆగస్టు 27:** రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఆగస్టు 27 గురువారం నుంచి ఆగస్టు 31 సోమవారం వరకు ప్రయాణికుల సౌకర్యార్థం 5,000 ప్రత్యేక బస్సులను నడుపనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఆగస్టు 26న మిలాద్-ఉన్-నబీ, ఆగస్టు 28న రాఖీ పౌర్ణమి, ఆగస్టు 30న ఆదివారం సెలవు రావడంతో పండుగకు ముందే ప్రయాణికుల రద్దీ ప్రారంభమవుతుందని మంత్రి తెలిపారు. అలాగే తిరుగు ప్రయాణాల రద్దీ ఆగస్టు 30 ఆదివారం మధ్యాహ్నం నుంచి ఆగస్టు 31 సోమవారం వరకు కొనసాగే అవకాశం ఉందన్నారు. గత ఏడాది రాఖీ పౌర్ణమి సందర్భంగా 4,760 ప్రత్యేక బస్సులను నడిపించగా, ఈ ఏడాది ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా 240 బస్సులను అదనంగా పెంచి మొత్తం 5,000 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు.గత ఏడాది ఉన్నారని తెలిపారు.

## ఖేల్ కీ బాత్ పీఎం కే సాథ్..
### యువ అథ్లెట్లతో ప్రధాని వర్చువల్ ఇంటరాక్షన్

**న్యూఢిల్లీ :** దేశ యువత, క్రీడాకారులకు ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోజు(గురు వా రం)నిర్వహించిన ఖేలో ఇండియా సంవాద్ (డైలాగ్) కార్యక్రమంలో ఆయన వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశవ్యా ప్తంగా ఉన్న యువ అథ్లె ట్స్‌తో ప్రధాని మోదీ వర్చువల్‌గా సంభా షించారు. అనంతరం యువతను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలంటే కేవలం మెడల్స్ కాదని.. యువతలో ఉన్న చైతన్యాన్ని మేల్కొలిపే సాధనాలనీ మోదీ చెప్పుకొచ్చారు. ఆటలు యువశక్తిని వెలికితీస్తాయన్నారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి యువశక్తితో పాటు క్రీడాసక్తి కూడా ఎంతో



అవసరమని మోదీ పేర్కొన్నారు.ఒలింపిక్స్‌లో భా రత్ తగిన ప్రాతినిథ్యం వహిం చట్లేదని ప్రధాని విచారం వ్యక్తం చేశారు. దేశం క్రీడలపై ఎక్కువగా ఆసక్తి చూపడంలేదన్నారు. 2012లో ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత్.. 12 ఆటల్లో మాత్రమే మెడల్స్ సాధించిందని తెలిపారు. సర్ఫింగ్ వంటి ఆటల్లో మన క్రీడాకా రులు ఎందుకు పాల్గొనడం లేదని ప్రశ్నించారు. దేశంలో ప్రతిభకు లోటు లేదని, మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే ప్రభుత్వం ఈ కార్య క్రమాన్ని తలపెట్టిందని తెలిపారు. ముఖ్యంగా 5 నుంచి 15 ఏళ్ల వారిలో టాలెంట్‌ను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. వచ్చే ఒలింపిక్స్‌లో భారత్ చెప్పుకోదగ్గ స్థాయిలో పథకాలను సాధి ంచాలని ఆయన కోరారు. ఇందుకోసం ప్రభుత్వం..ఇచ్చారు.

### యాదాద్రి గుడి బోర్డులో సినీ హీరో సతీమణి,
## ఆంధ్రా వాళ్లను తొలగించాలి
### : కవిత



**హైదరాబాద్:**కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేసారు. ముఖ్యమంత్రి పేరు అనుముల రేవంత్ రెడ్డి కాదు ఆంధ్రా రేవంత్ రెడ్డి అంటూ మం డిపడ్డారు. తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెడుతూ ఆంధ్రా ఏజెంట్ గా పనిచేస్తున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ భక్తుల పెసలతో క ట్టిన యాదాద్రి గుడి లో మెంబర్ గా ఆంధ్రా హీరో భార్యకు అవకాశం కల్పించారని వ్యాఖ్యానించారు. యాదాద్రి గుడి బోర్డులో కూడా ఆంధ్రావాళ్లను తొలగించాలని డిమాండ్ చేసారు. హరీష్ పైన సంచలన వ్యాఖ్యలు చేసారు.టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. ఆంధ్రా వాళ్ల ఏజెంట్ గా ఉన్న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా తెలంగాణలో పాలన నడుస్తోందని విమర్శించారు. అందుకే ఈ ముఖ్యమంత్రి తెలంగాణ వాళ్లకు అన్యాయం జరిగితే మాట్లాడటం లేదన్నారు. ఈ సీఎం కు ఇప్పటికైనా తెలంగాణ సోయి రావాలని... లేదంటే ఆయన ఎప్పుడు కనిపించిన సరే ఆంధ్రా రేవంత్ రెడ్డి అనే పిలుస్తానని చెప్పుకొచ్చారు. ఈ ముఖ్యమంత్రి కి బీజేపీ, ఆంధ్రావాళ్లతో లాలూచీ ఉందని... అందుకే తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోవటం లేదని ఆరోపించారు.

### షాకింగ్ రిజల్ట్స్ ఎన్నికలొస్తే ఎన్డీయే
## విపక్షాలకు దక్కే సీట్లు ఇవే..!

**న్యూఢిల్లీ :**దేశవ్యాప్తంగా ఈ మధ్య కాలంలో రాజకీయాల్లో చాలా మార్పులు వచ్చాయి. ముఖ్యంగా కాక్రోచ్ జనతా పార్టీ ఢిల్లీలో నిర్వహించిన విద్యార్థుల ఉద్యమం తర్వాత ఎన్డీయేకు ఎదురుదెబ్బలు తగిలాయి. ఢిల్లీలో ఆందోళనల మీద పార్లమెంట్ కు వచ్చి ప్రకటన చేయలేని స్థితికి ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా వెళ్లిపోయారు. దీనికి బదులుగా రోజూ విపక్షాలు పార్లమెంట్ ను స్తంభింపజేస్తున్నా పట్టించుకోకుండా అలాగే ఉండిపోయారు. ఈ నేపథ్యంలో దేశంలో ఓటర్ల నాడి ఎలా ఉందో తెలుసుకునేందుకు ఇండియా టుడే ఎప్పటిలాగే మూడ్ ఆఫ్ ద నేషన్ సర్వే నిర్వహించింది.దేశంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్డీయే, ఇండియా కూటముల్లో ఎవరు గెలుస్తారు, లోక్ సభలో ఎవరికి ఆధిక్యం లభిస్తుందన్న అంశంపై ఇండియా టుడే నిర్వహించిన ఈ సర్వేలో షాకింగ్ ఫలితాలు



వచ్చాయి. ఇప్పుడు లోక్ సభ ఎన్నికలు జరిగితే తిరిగి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అధికారం నిలబెట్టుకుంటుందని ఇందులో తేలింది. కానీ ఈ ఏడాది జనవరిలో మూడ్ ఆఫ్ ద నేషన్ సర్వే నిర్వహించే నాటికి ఉన్న 352 సీట్ల అంచనా నుంచి 326 సీట్లకు పడిపోతుందని తేలింది. అంటే 26 ఎంపీ సీట్లను ఎన్డీయే కోల్పోతుందన్న మాట.కాక్రోచ్ ఉద్యమం తర్వాత నిర్వహించిన ఈ సర్వేలో ఎన్డీయేకు ఓటర్ల ఆదరణ దాదాపుగా చెక్కుచెదరలేదని అర్థమవుతోంది. మరోవైపు విపక్ష ఇండియా కూటమికి ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే 185 సీట్లు వస్తాయని మూడ్ ఆఫ్ ద నేషన్ సర్వే అంచనా వేసింది. ఈ ఏఢాది జనవరిలో 182 సీట్లు వస్తాయని అంచనా వేశారు. ఈ లెక్కన చూస్తే గత లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమి సాధి ంచిన 234 సీట్లతో పోలిస్తే ఈ రెండూ తక్కువే కావడం విశేషం. ఈ ఏడాది జూలై 1, ఆగస్టు 25 మధ్య మొత్తం 25,184 మందిపై ఈ సర్వే నిర్వహించినట్లు ఇండియా టుడే తెలిపింది

### నేపాల్‌లో చిక్కుకున్న 23 మంది
## తెలంగాణ వాసుల గుర్తింపు
### : మంత్రి పొంగులేటి

**హైదరాబాద్:** నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణకు చెందిన 23 మందిని ప్రాథమికంగా గుర్తించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వీరికి సంబంధించిన వివరాలను కేంద్ర విదేశాంగ శాఖకు పంపించినట్లు వెల్లడించారు. నేపాల్‌లో ఉన్న తెలంగాణ ప్రజల భద్రతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం సమన్వయం చేసుకుంటోందని మంత్రి తెలిపారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.
భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులునేపాల్ రాజధాని కాఠ్మండులోని భారత రాయబార కార్యాలయంతో పాటు నేపాల్ అధికారులతో కూడా రాష్ట్ర ప్రభుత్వం



సంప్రదింపులు జరుపుతోందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అక్కడ చిక్కుకున్న తెలంగాణ వాసుల పరిస్థితి, వారి భద్రతకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు చెప్పారు.ప్రత్యేక హెల్ప్‌లైన్, కంట్రోల్ రూమ్ తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్, కోఆర్డినేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర సచివాలయంలోనూ ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నేపాల్‌లో చిక్కుకున్న వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. బాధితుల కుటుంబాలకు అవసరమైన సమాచారం అందించేందుకు, సహాయక చర్యలను సమన్వయం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా పనిచేస్తోందని చెప్పారు. నేపాల్‌లో ఇంకా ఎవరైనా తెలంగాణకు చెందిన వారు చిక్కుకుని ఉంటే వారి వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని మంత్రి కోరారు. బాధితుల వివరాలు అందిన వెంటనే వారి పరిస్థితిని తెలుసుకుని అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు.


### పోచమ్మ అమ్మవారి ఊరేగింపులో
### పాల్గొన్న బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి

**జిన్నారం, ఆగస్టు 27:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో శ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఊరేగింపులో నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. భక్తులతో కలిసి ఊరేగింపులో నడిచి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. జిన్నారం పరిసర ప్రాంత ప్రజలందరిపై పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆగస్టు 30న జిన్నారంలో అత్యంత వైభవంగా జరగనున్న అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేశం గౌడ్, జగన్నాథ్ రెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## రాజధాని రైతులకు బంపర్ ఆఫర్స్
### సీఆర్డీయే కీలక నిర్ణయాలు..!

**అమరావతి:** రాజధానిలో భూసమీకరణను వేగవంతం చేయాలని ఇవాళ సమావేశమైన రాజధాని ప్రాధికార సంస్థ అథారిటీ భేటీలో నిర్ణయించారు. ఇందుకోసం గతంలో భూములిచ్చిన వారితో పాటు ఇప్పుడు రెండో దశలో భూములిస్తున్న రైతులకూ ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించారు. వీటితో పాటు రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, శాకమూరులో సెంట్రల్ పబ్లిక్ లైబ్రరీ,కన్వెన్షన్ సెంటర్ కు రూ.596 కోట్ల కేటాయింపు వంటి నిర్ణయాలు తీసుకున్నారు.
రాజధాని అమరావతిలోని 29 గ్రామాల్లో రూ.1,437 కోట్లతో పెద్ద ఎత్తున మౌలిక వసతుల కల్పన చేపట్టాలని నిర్ణయించారు. ఇప్పటికే దీనికోసం రూ.904 కోట్లకు ఆమోదం తెలపగా తాజాగా మరో రూ.533 కోట్లకు ఆమోదం తెలిపారు. రాజధానిలో మౌలిక వసతుల మాదిరిగానే గ్రామాల్లో కూడా



రోడ్లు, డ్రైన్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజి,తాగు నీటి లైన్లు, లైటింగ్ తదితర మౌలిక వసతులను కల్పిస్తారు. 29 గ్రామాల్లో ఎల్పీఎస్ లేఅవుట్లలోని చిన్న రోడ్లను సీసీ రోడ్లుగా నిర్మించాలని తొలుత నిర్ణయించినా..అధ్యయనం తర్వాత బీటీ రోడ్లు నిర్మించాలని నిర్ణయించారు.హోటళ్లు, పాఠశాలలు,ఇతర ప్రాజెక్టులకు ఇప్పటికే భూములు కేటాయించిన ప్రాంతాల్లో పక్కనే కొంతమేర అదనంగా కోరుతున్న వారికోసం కొత్త విధానాన్ని తెస్తున్నారు. త్రీ స్టార్, ఫోర్ స్టార్, ఫైవ్ స్టార్ హోటళ్లు, నేషనల్, ఇంటర్నేషనల్ స్కూల్స్ అదనపు భూమిని కోరితే అమరావతిలోని ప్రస్తుత కనీస ధరపై కనీసం 250 శాతం ధరకు కేటాయించేందుకు అథారిటీ అనుమతి ఇచ్చింది. అమరావతిలో ప్రస్తుత కనీస ధర ఎకరాకు రూ.4.1 కోట్లు కాగా, కనీసం ఎకరాకు రూ.10.25 కోట్లకు తగ్గకుండా అదనపు భూమిని కేటాయిస్తారు. ప్రస్తుతం ల్యాండ్ పూలింగ్ జరుగుతున్న గ్రామాల్లోని రైతులకు ఒక్కో కుటుంబానికి గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకూ రుణమాఫీ చేస్తారు. 2026 జనవరి 1 వ తేదీకి ముందు వర్తిస్తుంది.

### ఆయన బతికే ఉన్నా
## తీవ్ర గాయాలతో ఉన్నారు
### : డొనాల్డ్ ట్రంప్



**అమెరికా:** ఇరాన్‌జరుగుతున్న యుద్ధం త్వరలోనే ముగియనుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ తీవ్రంగా గాయ పడినప్పటికీ, ఇంకా ప్రాణాలతోనే ఉన్నారని పేర్కొన్నారు. ఒక కన్జర్వేటివ్ బ్రాడ్‌కాస్టర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ విషయాలను వెల్లడించారు.“ఆయన బతికే ఉన్నప్పటికీ చాలా తీవ్రంగా గాయపడ్డారు. ఆయన శరీరం ఎడమవైపు భాగం, చేయి, కాలు మొత్తం దెబ్బతి న్నాయి” అని ట్రంప్ తెలిపారు. అయితే తన వ్యాఖ్యలకు ఆయన ఎలాంటి ఆధారాలు చూప లేదు. ఇరాన్ అధికారులు ఇప్పటికీ నిర్ణయాల కోసం ఖమేనీని సంప్రదిస్తున్నారని, ఇది ఆయన బతికే ఉన్నారనడానికి నిదర్శనమని ట్రంప్ అభిప్రాయపడ్డారు. అమెరికా సైనిక చర్యల్లో భాగంగా రాత్రికి రాత్రే ఇరాన్‌కు చెందిన 22 బోట్లను ధ్వంసం చేశామని ట్రంప్ ప్రకటి ంచారు.“మా నేవీ, సైన్యం అద్భుతంగా పనిచేస్తున్నాయి. ఈ యుద్ధంలో త్వరలోనే మేం పెద్ద విజయం సాధించబోతున్నాం” అని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

# ప్రతి గోవులో ముక్కోటి దేవతల కొలువు..

**- గోవు సుఖంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుంది**
**- మనోహరాబాద్‌లో ఘనంగా ఉచిత పశువైద్య శిబిరం**






**చేగుంట ఆగస్టు 27 మెదక్ టుడే న్యూస్**
చేగుంట లైన్స్ క్లబ్, తూప్రాన్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మనోహరాబాద్ లో ఉచిత పశు వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు"మన ధర్మానికి, మానవత్వానికి నిదర్శనం గోవులను కాపాడటం.. వాటిని రక్షించడం.. గోసేవ చేయడం" అని జిల్లా పశువైద్య సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్. వెంకటయ్య అన్నారు. గోసంరక్షణ అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఉదయం మనోహరాబాద్‌లోని శ్రీవాసు గోదామము గోశాలలో తూప్రాన్, చేగుంట లయన్స్ క్లబ్‌ల ట్విన్నింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరానికి డాక్టర్ ఎస్. వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గోశాలలోని గోవులకు, లేగదూడలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ.. గోవులను ఎలా సంరక్షించాలి, వాటి ఆరోగ్యాన్ని ఎలా కాపాడాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. గోశాలలను ఏర్పాటు చేసి మూగజీవాలకు ఆశ్రయం కల్పిస్తున్న శ్రీవాసు గోదామము నిర్వాహకులను ఆయన అభినందించారు. గో సంరక్షణకు వారు చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.గోశాల ఏర్పాటు పూర్వజన్మ సుకృతం అని తూప్రాన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సి.ఆర్. జానకిరామ్ మాట్లాడుతూ గోశాలలను ఏర్పాటు చేసి అనాథగా ఉన్న గోవులకు ఆశ్రయం కల్పించడం పూర్వజన్మ సుకృతమని అన్నారు. భారతీయ సంస్కృతిలో గోవుకు అత్యంత పవిత్రమైన స్థానం ఉందని, ప్రతి గోవులో ముక్కోటి దేవతలు కొలువై ఉంటారనే విశ్వాసం తరతరాలుగా కొనసాగుతోందని తెలిపారు."గావో విశ్వస్య మాతరః" గోవు విశ్వానికి తల్లి వంటిదని పేర్కొంటూ, గోవు సుఖంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందనే భావన మన సంస్కృతిలో అంతర్లీనంగా ఉందన్నారు. గోసేవ విశిష్టతను సమాజంలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని లయన్ డాక్టర్ సిఆర్ జానకిరామ్ అన్నారు. ముఖ్యంగా నేటి యువత, చిన్నారులకు గోవుల ప్రాముఖ్యతను వివరించి వారిలో సేవాభావాన్ని పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. మన సంస్కృతిని, ప్రకృతిని, రాబోయే తరాల భవిష్యత్తును కాపాడుకోవాలంటే గోసంరక్షణను ప్రతి ఒక్కరూ ఒక యజ్ఞంలా భావించాలని పిలుపునిచ్చారు. "గోవును రక్షిద్దాం -- దేశాన్ని కాపాడుకుందాం" అనే సందేశాన్ని ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి తీసుకెళ్లాలని అన్నారు. గోశాల నిర్వాహకులకు ఉచిత మందుల పంపిణీఈ సందర్భంగా గోశాల నిర్వాహకులకు ఉచితంగా పశువైద్య మందులను పంపిణీ చేశారు. డిస్ట్రిక్ట్ సెక్రటరీ ఫర్ వెటర్నరీ లయన్ డాక్టర్ డి. లింగమూర్తి సహకారంతో మందులను అందజేశారు. గోశాలలోని గోవులు, లేగదూడలకు పశువైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించారు.లయన్స్ సేవా కార్యక్రమాలకు మరో మైలురాయిలయన్స్ క్లబ్‌లు సమాజ సేవతో పాటు మూగజీవాల సంరక్షణకు కూడా ముందుకు రావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. గోసేవ, పశు సంరక్షణ, ఉచిత వైద్య సేవలను కలిపి నిర్వహించిన ఈ కార్యక్రమం సేవాభావానికి ప్రతీకగా నిలిచింది. గోమాతను కాపాడటం అంటే కేవలం ఒక మూగజీవిని కాపాడటం కాదు.. మన సంస్కృతిని, మన సంప్రదాయాలను, మన మానవత్వాన్ని కాపాడటమేననే సందేశాన్ని ఈ ఉచిత పశువైద్య శిబిరం చాటిచెప్పింది. ఈ కార్య క్రమంలో లయన్ బండారు రామ్ ఫణిధర్ రావు, రీజియన్ చైర్మన్ లయన్ జిల్లా రమేష్, జోన్ చైర్మన్ గార్దాస్ మనోహర్, జిల్లా అదనపు పశువైద్యాధికారి డాక్టర్ తిరుపతి, తూప్రాన్ మండల పశువైద్యాధికారి డాక్టర్ సుధాకర్, సూపరింటెండెంట్ యాదయ్య, తూప్రాన్ లయన్స్ క్లబ్ ట్రెజరర్ లయన్ పచ్చిమట్ల మల్లేష్ గౌడ్, లయన్ మహమ్మద్ హమ్మద్, లయన్ జగ్గన్నగారి దామోదర్ రెడ్డి, చేగుంట లయన్స్ క్లబ్ అధ్యక్షులు రజనక్ రామచంద్రం, నాగరాజు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే శ్రీవాసు గోదామము ట్రస్ట్ నిర్వాహకులు నిర్మల్, అవినాష్ బండారి, మహావీర్, పశుసంవర్ధక శాఖ వి.ఎల్.ఓ రవి, ఎల్.ఎస్.ఏలు రాజిరెడ్డి, రమేష్, వి.ఏలు ప్రభుదాస్, మల్లేష్, ఓ.ఎస్‌లు చిరంజీవి, రామకృష్ణ, గోపాలమిత్రలు రామస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చేగుంట మహంకాళి ఆలయ నూతన కమిటీకి ఎమ్మెల్యే అభినందన



**చేగుంట, ఆగస్టు 27 మెదక్ టుడే న్యూస్**
చేగుంట పట్టణంలోని శ్రీశ్రీశ్రీ మహంకాళి దేవాలయ నూతన కార్యవర్గంలో ఎన్నికైన వైస్ ప్రెసిడెంట్ గుండ్ల సంపత్, ప్రధాన కార్యదర్శి పులబోయినా రవిల ను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఆలయ ప్రాశస్త్యాన్ని కాపాడుతూ, అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చేగుంట మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, చేగుంట మండల బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు రంగయ్యగారి రాజిరెడ్డి, నాయకులు డిష్ రాజు, ఐడియా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల హామీలు అమలు చేయాలి

**- టి ఆర్ వి ఎస్ జిల్లా అధ్యక్షుడు మీర్ గియాసుద్దీన్**

**చేగుంట, ఆగస్టు 27 మెదక్ టుడే న్యూస్**



అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, లేనిపక్షంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని టి ఆర్ వి ఎస్ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు మీర్ గియాసుద్దీన్ అన్నారు.గురువారం చేగుంటలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు.అధికారంలోకి వస్తే అదే నెల నుంచి వికలాంగుల పెన్షన్ రూ.6000కి పెంచుతామని, వికలాంగుల అట్రాసిటీ చట్టం 2016ను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని, ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం, బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ, ప్రత్యేక వికలాంగుల సంక్షేమ శాఖ కొనసాగింపు వంటి హామీలు ఇచ్చి విస్మరించారని అన్నారు.వికలాంగుల నెలవారీ పింఛన్ రూ.6000కు, తీవ్ర వైకల్యం ఉన్నవారికి రూ.15,000కు పెంచాలని, 2016 వికలాంగుల హక్కుల చట్టాన్ని అమలు చేస్తూ ముఖ్యమంత్రి చైర్మన్‌గా శాసనసభ కమిటీని, డీజీపీ కన్వీనర్‌గా కార్యనిర్వాహక కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు.అలాగే వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఆర్టీసీ బస్సులు, హైదరాబాద్ మెట్రోలో 100% రాయితీతో ఉచిత ప్రయాణం కల్పించాలని, స్థానిక సంస్థల్లో ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలని, జీవో 34 ప్రకారం అన్ని జిల్లాల్లో స్వతంత్ర కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పురం చందు, ఘనపూర్ మండల అధ్యక్షుడు సాయిబాబా పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి

**షాద్‌నగర్,ఆగస్టు,27, మెదక్ టుడే న్యూస్:**
షాద్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ వీర్లపల్లి శంకర్ గారి మేనకోడలు వివాహ వేడుక మల్లికా గార్డెన్స్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇద్దరి మధ్య ఆత్మీయ పలకరింపు చోటుచేసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి గారు తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డిని ఆత్మీయంగా పలకరించి సాదరంగా అభివాదం చేయడం అక్కడి వారిని ఆకట్టుకుంది.రాజకీయ వర్గాల్లో ప్రత్యేక ఆకర్షణగా తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డివివాహ వేడుక సందర్భంగా తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలవడం రాజకీయ వర్గాల్లో ప్రత్యేక చర్చకు దారితీసింది. స్థానికంగా ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ, రాజకీయంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి ఈ కార్యక్రమంలో ప్రముఖుల దృష్టిని ఆకర్షించారు.షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వివాహ వేడుకకు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, నాయకులు, అభిమానులు హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డికి ఆత్మీయంగా పలకరించి ప్రాధాన్యత ఇవ్వడం ప్రత్యేకంగా నిలిచింది.మొత్తంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కుటుంబ వివాహ వేడుక రాజకీయ, సామాజిక ప్రముఖుల కలయికకు వేదికగా మారగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి ఆత్మీయ భేటీ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# జీవో 97 రద్దు చేయాలి - పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళన





**చేగుంట, ఆగస్టు 27 మెదక్ టుడే న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేగుంట మండలంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు గురువారం కళాశాల ఆవరణలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, పాలిటెక్నిక్ కళాశాలలను 'శక్తి' శాఖలో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం సరికాదన్నారు. పాలిటెక్నిక్ విద్యకు ప్రత్యేక గుర్తింపు, చరిత్ర ఉందని, దశాబ్దాలుగా పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు.విలీనం వల్ల పాలిటెక్నిక్ విద్య ప్రాధాన్యత తగ్గిపోయి, విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్‌ను పరిగణలోకి తీసుకొని జీవో 97నుఉపసంహరించుకోవాలని, పాలిటెక్నిక్ విద్యను స్వతంత్రంగా కొనసాగించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించిన టౌన్ ప్లానింగ్ అధికారులు

**- బీరంగూడ మెయిన్ రోడ్డులో అదనపు అంతస్తుల కూల్చివేత**
**- అనుమతులు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదు: టౌన్ ప్లానింగ్ ఏసీపీ ప్రసాద్ హెచ్చరిక**
**- అమీన్‌పూర్ పరిధిలోని అక్రమ బిల్డర్లలో గుబులు**





నిబంధనలను బేఖాతరు చేస్తూ అక్రమ నిర్మాణాలు

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలో అనుమతులకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా ఝుళిపించారు. బీరంగూడ మెయిన్ రోడ్డు వద్ద నిబంధనలు అతిక్రమించి, అదనంగా నిర్మించిన ఓ భవనాన్ని టౌన్ ప్లానింగ్ ఏసీపీ ప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు గురువారం భారీ యంత్రాలతో కూల్చివేశారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రసాద్ మాట్లాడుతూ... అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో ఎన్నిసార్లు హెచ్చరించినా కొందరు బిల్డర్లు కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అను మతులు ఒకటి తీసుకుని, క్షేత్రస్థాయిలో మరోలా నిర్మిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ముఖ్యంగా జి౦2 అనుమతి తీసుకొని అంతకుమించి అంతస్తులు వేయడం, సెట్‌బ్యాక్‌లు వదలకుండా నిర్మాణాలు చేపట్టడం లాంటి ఉల్లంఘనలకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తే లేదని వార్నింగ్ ఇచ్చారు. నిబంధనలు పాటించని నిర్మాణాలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తా మని హెచ్చరించారు. బిల్డర్లలో గుబులు:అనుమతులకు మించి కట్టిన భవనాలపై అధికారులు దూకుడు ప్రదర్శిస్తుండటంతో అమీన్‌పూర్ పరిధిలోని అక్రమ నిర్మాణదారుల్లో తీవ్ర భయాందోళనలు మొదలయ్యాయి. ఎప్పుడు వచ్చి నోటీసులు ఇస్తారో, ఏ క్షణంలో నిర్మాణాలు కూల్చేసి సీజ్ చేస్తారోనని బిల్డర్లు గుబులు చెందుతున్నారు. నిబంధనలు పాటించని వారిపై ఇకపై మరింత తీవ్రంగా ఉంటాయని అధికారులు తేల్చిచెప్పారు.

# సృజన లక్ష్మీనగర్‌లో సీసీ రోడ్డు పనుల పరిశీలన

**- మంత్రి వివేక్, కాటా శ్రీనివాస్ గౌడ్ చొరవతో అభివృద్ధి పనులు**
**- త్వరలోనే రోడ్డు నిర్మాణం ప్రారంభం: శశిధర్ రెడ్డి**



**అమీన్‌పూర్, ఆగస్టు 27:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ చొరవతో బీరంగూడ పరిధిలోని సృజన లక్ష్మీనగర్ కాలనీలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి తెలిపారు. గతంలో మంత్రి వివేక్ వెంకటస్వామి అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో శంకుస్థాపన చేసిన పలు అభివృద్ధి పనుల్లో భాగంగా, సృజన లక్ష్మీనగర్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని ఆయన పేర్కొన్నారు. త్వరలో నూతనంగా ప్రారంభం కానున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల నేపథ్యంలో శశిధర్ రెడ్డి గురువారం సంబంధిత అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి రోడ్ల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమంతో పాటు కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకే ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో వివరాలు సరిచూసుకోవాలి

**-ఆర్ డి వో రమాదేవి**



**మెదక్,ఆగస్టు,27,మెదక్ టుడే న్యూస్:**
ఓటరు జాబితాలో వివరాలు సరిచూసుకోవాలనీ ఆర్ డి వో రమాదేవి.గురువారం ఓటరు జాబితాలోని వివరాల పరిశీలన, సవరణల అంశాలపై మెదక్ పట్టణంలోని 133,134 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఆర్ డి ఓ రమాదేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్ డి ఓ రమాదేవి మాట్లాడుతూ,18 సంవత్సరాలు నిండిన అర్హులైన కొత్త ఓటర్లు తమ పేర్లను నమోదు చేసుకునేందుకు ఫారం--6 సమర్పించాలని వారు సూచించారు. అలాగే ఓటరు జాబితాలో పేరు, వయస్సు, చిరునామా, ఫోటో, బంధుత్వం తదితర వివరాల్లో సవరణలు అవసరమైతే ఫారం--8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజలు, బిఎల్ఓ లు, బిఎల్ఏ లు, సంబంధిత అధికారులు ఓటరు జాబితాను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సరిచేసుకుని నమోదు చేసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ లక్ష్మణ్ బాబు, అధికారులు పాల్గొన్నారు.

# నూతన చేయూత పింఛన్ల కొరకు లబ్ధిదారు దరఖాస్తులు చేసుకోవాలి.

**- చివరి తేదీ:31.08.2026 జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్**



**మెదక్,ఆగస్టు,27,మెదక్ టుడే న్యూస్:**
చేయూత పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ పై జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడారు కొత్త చేయూత పింఛన్లు దరఖాస్తులు మండల మరియు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని , తెలిపారుచేయత పింఛన్ల దరఖాస్తుల సమస్యల పరిష్కారం కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు.పింఛన్ల కొరకు దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఏదైనా ధృవీకరణ పత్రం లేనియెడల వెంటనే సంబంధిత అధికారుల దగ్గరకు వెళ్లి తక్షణమే తీసుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ధ్రువీకరణ పత్రాలు తీసుకునేటప్పుడు ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే కలెక్టరేట్లో ఉన్న హెల్ప్ డెస్క్ సహాయకారిణిగా పనిచేస్తుందని,సమస్య ఉన్నట్లయితే వెంటనే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలన్నారు. అర్హులైన వారు త్వరితగతిన దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు.

# శ్రీరస్తు.. శుభమస్తు అంటూ నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం రేవంత్‌రెడ్డి

**- షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ మేనకోడలు**
**- రాణి--శివకుమార్ వివాహ వేడుకకు ముఖ్యమంత్రి ప్రత్యేక హాజరు**
**( స్పెషల్ కరస్పాండెంట్ )**

**షాద్‌నగర్,ఆగస్టు,27, మెదక్ టుడే న్యూస్:**
షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్--అనురాధ దంపతుల మేనకోడలు రాణి--శివకుమార్‌ల వివాహ వేడుక శంషాబాద్‌లోని మల్లికా గార్డెన్స్/మల్లిక కన్వెన్షన్‌లో ఘనంగా జరిగింది. కుటుంబ సభ్యులు, రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, సినీ ప్రముఖులు, జర్నలిస్టులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

**సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక హాజరు**
ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేకంగా ఆహ్వానించడంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వివాహ వేడుకకు హాజరయ్యారు. నూతన వధూవరులు రాణి--శివకుమార్లను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. సీఎం రేవంత్‌రెడ్డి రాక సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభిమానులు ఉత్సాహంగా ఆయనను కలుసుకున్నారు. సీఎంవారందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కరచాలనం చేశారు.
ప్రముఖుల సందడివివాహ వేడుకకు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై రాణి--శివకుమార్ నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే



చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి కూడా వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

**నూతన దంపతులను ఆశీర్వదించిన బండ్ల గణేష్**
ప్రముఖ సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ వివాహ వేడుకకు హాజరై రాణి--శివకుమార్‌లను ఆశీర్వదించారు. నూతన దంపతులతో ఆత్మీయంగా ముచ్చటించి శుభాకాంక్షలు తెలిపారు.

**తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి ప్రత్యేక పలకరింపు**
మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి కూడా వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులతో ఆయన ఆత్మీయంగా ముచ్చటించారు.

**సీఎం రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివాహ వేదికకు చేరుకున్న సందర్భంగా కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, దళిత నేత, విద్యార్థి నాయకుడు జంగారి రవి తదితరులు సీఎంను స్వాగతించారు.

**జర్నలిస్టుల ఆశీర్వాదం**
షాద్‌నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎం.డి. ఖాజాపాషా (కె.పి.), శ్యామల దంపతులతో పాటు స్థానిక జర్నలిస్టులు రాఘవేందర్ గౌడ్, శివకుమార్, సాయినాథ్‌రెడ్డి తదితరులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్--అనురాధ దంపతులను కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

**సరదా ముచ్చట్లతో సందడి**
వివాహ వేడుకలో సినీ నిర్మాత బండ్ల గణేష్, స్థానిక సీనియర్ నేత చెంది తిరుపతిరెడ్డి, షాద్‌నగర్ సీనియర్ జర్నలిస్ట్ కె.పి. తదితరులు సరదాగా ముచ్చటించుకుంటూ సందడి చేశారు. రాజకీయ, సినీ, సామాజిక రంగాలకు చెందిన ప్రముఖుల రాకతో వివాహ వేదిక సందడిగా మారింది.

**ఆత్మీయతకు వేదికగా వివాహ వేడుక**
ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కుటుంబ వివాహ వేడుక రాజకీయ, సామాజిక, సినీ, మీడియా రంగాలకు చెందిన ప్రముఖుల కలయికకు వేదికగా నిలిచింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రముఖుల ఆశీస్సులతో రాణి--శివకుమార్‌ల దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని అందరూ ఆకాంక్షించారు.

# బీసీల హక్కుల కోసం ఐక్య పోరాటం అవసరం

**- కులగణనతోనే బీసీలకు న్యాయమైన వాటా సాధ్యం**
**- పద్మశాలి సర్పంచుల అభినందన సభలో ఐఏఎస్ పరికిపండ్ల నరహరి**

**హైదరాబాద్,ఆగస్టు,27, మెదక్ టుడే న్యూస్:**
బీసీల హక్కులు, జనాభా ప్రాతిపదికన వారికి దక్కాల్సిన వాటా కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ప్రముఖ రచయిత పరికిపండ్ల నరహరి అన్నారు. గురువారం బిసి జనాధికార సమితి , బీసీ సమాజ్ సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల ఎన్నికల్లో గెలుపొందిన పద్మశాలి సామాజిక సర్పంచుల అభినందన సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇదే కార్యక్రమంలో బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులను సమగ్రంగా చర్చిస్తూ ప్రముఖ రచయిత ఐఏఎస్ నరహరి రూపొందించిన 'బీసీ పోరుబాట--2 పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ మాజీ ఐఏఎస్ చిరంజీవులు, రిటైర్డ్ డిజిపి పూర్ణచందర్ రావు, జనసేన తెలంగాణ అధికార ప్రతినిధి మోలికుంట్ల సాగర్, మాజీ ఎమ్మెల్యే అనిల్,బీసీ జనాధికార సమితి అధ్యక్షులు చీరాల నారాయణ,బీసీ సమాజ్ అధ్యక్షులు సంగెం సూర్య రావు, తదితరులతో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ..




దేశంలో ఓబీసీల జనాభా, వారి సామాజిక పరిస్థితులపై స్పష్టమైన గణాంకాలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. కులగణన ద్వారా బీసీల వాస్తవ జనాభా, వారి వెనుకబాటుతనం, విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం తదితర అంశాలపై స్పష్టత వస్తుందని తెలిపారు.జనాభాలో పెద్ద సంఖ్యలో ఉన్న బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం లభించాల్సి ఉందన్నారు. బీసీల సమస్యలు కేవలం రిజర్వేషన్లకే పరిమితం కాకుండా ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారతతో ముడిపడి ఉన్నాయని వివరించారు.బీసీ సమాజం తమ హక్కుల కోసం సంఘటితంగా ముందుకు సాగాలని, వివిధ బీసీ కులాలు పరస్పర విభేదాలను పక్కనపెట్టి ఉమ్మడి లక్ష్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో బీసీల ప్రాతినిధ్యం పెరగడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీ లాకు 67 శాతానికి పెంచాలని తెలిపారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ని సైంటిఫిక్ గా పరిశి పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు.జనాభా ప్రాతిపదికన న్యాయమైన వాటా సాధించడం కోసం నిరంతర ఉద్యమం అవసరమని అన్నారు.బీసీ పోరుబాట--2'లో బీసీల సమస్యలు, వారి హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, కులగణన తదితర అంశాలను చర్చించినట్లు తెలిపారు. పుస్తకం బీసీ సమాజంలో చైతన్యం తీసుకురావడంతో పాటు హక్కుల సాధనకు దిశానిర్దేశం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో, బీసీ జనాధికార సమితి జనరల్ సెక్రటరీ కృష్ణమూర్తి, కోశాధికారి కీర్తి నాగార్జున, సభ్యులు పరికిపండ్ల సుమంత్, రామ్ ,వివర్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్, జాతీయ బీసీ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, హ్యాండ్లూమ్స్ చైర్మన్ వెంకట్రామన్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా రాఖీ వేడుకలు

**పటాన్చెరు,ఆగస్టు,27, మెదక్ టుడే న్యూస్:**
కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సోదర--సోదరీమణుల అనుబంధం, ప్రేమ, ఆప్యాయతను ప్రతిబింబించేలా ఒకరికొకరు రాఖీలు కట్టుకుని పండుగను ఆనందంగా జరుపుకున్నారు.రాఖీ పండుగ సందర్భంగా పాఠశాల తరపున విద్యార్థులు మండల విద్యాశాఖ అధికారి పి.వి. నాగేశ్వర్ నాయక్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పోలీస్ శాఖకు చెందిన ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి, వినోద్‌లకు కూడా విద్యార్థులు రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్. రాజేష్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు అందరూ కలిసిమెలిసి సోదర--సోదరీ భావంతో ఉండాలని సూచించారు. రాఖీ




పండుగ సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులంతా ఐకమత్యంతో ఉంటూ మంచి విలువలను అలవర్చుకోవాలని ఆకాంక్షించారు.

# చట్టబద్ధమైన దత్తతతే సురక్షితం

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**
**కలెక్టర్ సమక్షంలో బాలికను దత్తత తీసుకున్న దంపతులు**

**మెదక్,ఆగస్టు,27,మెదక్ టుడే న్యూస్:**
బాలల సంక్షేమం, సంరక్షణలో భాగంగా చట్టబద్ధమైన దత్తత ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు.గురువారం కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో జిల్లా కలెక్టర్ సమక్షంలో హైదరాబాద్ కు చెందిన దంపతులు బాలల సదన్ లో 11 సంవత్సరాల బాలిక అపర్ణను చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ ద్వారా తమ కుటుంబంలోకి స్వీకరించారు .2025 లో ప్రభుత్వ పోర్టల్ మిషన్ వాత్సల్య ద్వారా చట్టబద్ధ దత్తత కోసం హైదరాబాద్ కు చెందిన దంపతులిద్దరూ దరఖాస్తు చేసుకున్నారన్నారు.బాలల సంక్షేమానికి సంబంధించిన నిబంధనలను పాటిస్తూ, అధికారిక ప్రక్రియ ద్వారా దత్తత తీసుకోవడం ద్వారా బాలలకు సురక్షితమైన, ప్రేమతో కూడిన



కుటుంబ వాతావరణాన్ని కల్పించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. దత్తత తీసుకునే తల్లిదండ్రులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను, సంబంధిత అధికారుల మార్గదర్శకాలను పాటించాలని సూచించారు.చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ ద్వారా బాలల భవిష్యత్తుకు భద్రత కల్పించడంతో పాటు, వారికి కుటుంబ ప్రేమ, ఆప్యాయత, విద్య, సంరక్షణ అందించే అవకాశం కలుగుతుందని తెలిపారు. బాలలను చట్టవిరుద్ధంగా దత్తత తీసుకోవడం లేదా ఇవ్వడం చేయరాదని, దత్తతకు సంబంధించి ఎలాంటి అనధికార మధ్యవర్తులను ఆశ్రయించవద్దని ప్రజలకు సూచించారు. ప్రభుత్వం దత్తత తీసున్న బాలిక బాగోగులను ప్రతి 6 నెలలకు ఒక సారి పరిశీలించాలన్నారు.ఈ సందర్భంగా బాలికను దత్తత తీసుకున్న దంపతులను జిల్లా కలెక్టర్ అభినందించారు. బాలికకు మంచి భవిష్యత్తు, విద్య, ఆరోగ్యం, సమగ్ర అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమా భార్గవి, డి సి పి ఓ నాగరాజు, పాల్గొన్నారు.

మెదక్ టుడే దిన పత్రిక
శుక్రవారం, 28 ఆగస్టు 2026

# పీజేఆర్ కాలనీలో వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

- శాస్త్రోక్తంగా శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివలింగ, నవగ్రహ, నాగదేవతా విగ్రహాల ప్రతిష్ఠాపన
- హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ చైర్మన్, మాజీ వైస్ చైర్మన్.





**అమీన్‌పూర్, ఆగస్టు 27:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని మాధవపురి హిల్స్, పీజేఆర్ కాలనీ లో శ్రీ పోచమ్మ దేవాలయ సముదాయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివలింగం, నాగదేవత, నవగ్రహాలు, వినాయకుడు మరియు సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. గత మూడు రోజులుగా వేద పండితుల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలు నేటితో పూర్ణాహుతి, ప్రతిష్ఠాపనతో ముగిశాయి. ఈ మహా వేడుకకు స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, వార్డు మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి మహాదేవ్ రెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక మాజీ కౌన్సిలర్లు, జనప్రియ అపార్ట్‌మెంట్ వాసులు మరియు భారీ సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరి సహకారంతోనే ఆలయ నిర్మాణం సాధ్యమైంది:మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి మహాదేవ్ రెడ్డి లిఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి మహాదేవ్ రెడ్డి మాట్లాడుతూ:లిగత 12-13 సంవత్సరాల క్రితం పిజేఆర్ కాలనీ అసోసియేషన్ ఏర్పడినప్పుడు ఈ ప్రాంతమంతా గుట్టలు, పిచ్చిచెట్లతో నిండి ఉండేది. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారి సహకారం, మున్సిపల్ నిధులు, కాలనీ అసోసియేషన్, బిల్డర్లు మరియు కాలనీవాసుల ప్రోత్సాహంతో దాదాపు రూ. కోటి వెచ్చించి ఇక్కడ అద్భుతమైన పార్కును అభివృద్ధి చేసుకున్నాం. ఈ ప్రాంతంలో అత్యధికంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, కుటుంబాలు నివసిస్తుండగా.. స్థానికంగా గుడి లేకపోవడంతో పూజల కోసం చందానగర్ వెళ్లాల్సి వచ్చేది. దీంతో కాలనీవాసులందరి సంకల్పం, విరాళాల సహకారంతో మొదట పోచమ్మ ఆలయాన్ని, ఇప్పుడు శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివలింగం, నవగ్రహ, నాగదేవతా ఆలయాలను అత్యద్భుతంగా నిర్మించి ప్రతిష్ఠాపన పూర్తి చేసుకున్నాం. కాలనీవాసులు ఎంత బిజీగా ఉన్నా, ఒక్క పిలుపుతో వేలాదిగా తరలివచ్చి సహాయ సహకారాలు అందించడం ఎంతో సంతోషాన్నిచ్చింది. ఆలయానికి సంబంధించిన మిగిలిన పనులను కూడా త్వరలోనే పూర్తి చేసి సుందరంగా తీర్చిదిద్దుతాం. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ మా కాలనీలో దాదాపు 10 వేల మందికి పైగా జనాభా నివసిస్తున్నారు. గతంలో పండుగలు, బోనాల సమయంలో మహిళలు రోడ్డు దాటి చందానగర్ వెళ్లాల్సి వచ్చేది. మాజీ కౌన్సిలర్ మహాదేవ్ రెడ్డి గారి నిరంతర శ్రమ, నాయకత్వంతో చైర్మన్, ఎమ్మెల్యేలను ఒప్పించి ముందుగా ఆహ్లాదకరమైన పార్కును, అనంతరం పోచమ్మ దేవాలయాన్ని, ఇప్పుడు మరకత శివలింగ ఆలయాన్ని నిర్మించుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. కాలనీవాసులందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది. జనప్రియ నివాసితుల ప్రతినిధులు: ఒకప్పుడు రాళ్ళు రప్పలతో ఉన్న స్థలాన్ని ప్రజాప్రతినిధులు, మహాదేవ్ రెడ్డి గారి కృషితో పార్కుగా, ఇప్పుడు ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చడం శుభపరిణామం. ఆలయ నిర్మాణంలోనే కాకుండా, భవిష్యత్ నిర్వహణలోనూ జనప్రియ మరియు పీజేఆర్ కాలనీవాసుల తరపున పూర్తి సహకారం అందిస్తాం. ఘనంగా అన్నదానం:విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి, సుమారు 4 నుంచి 5 వేల మంది భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్ ,అమీన్పూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ కృష్ణ, బిజిలి రాజు, మాజీ కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, కొల్లూరి గోపాల్, కొల్లూరు యాదగిరి,కాలనీ కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏఐ-ఆధారిత చర్మ క్యాన్సర్ నిర్ధారణపై పరిశోధనకు పీహెచ్.డీ.

**పటాన్ చెరు, ఆగస్టు 27:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ లోని, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థిని శ్రీలక్ష్మి చెరుకూరి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'డెర్మోస్కోపిక్ ఇమేజ్ విశ్లేషణను ఉపయోగించి చర్మ క్యాన్సర్ గుర్తింపు కోసం ఆప్టిమైజ్ ఎన్సెంబుల్ డీప్ లెర్నింగ్ మోడల్స్ రూపకల్పన, అభివృద్ధి'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.డి.వి. ప్రసాద్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం, చర్మ క్యాన్సర్ ను ముందుగానే గుర్తించడంలో సహాయపడటానికి కచ్చితమైన, అర్థమయ్యే, విశ్వసనీయమైన కృత్రిమ మేధస్సు-ఆధారిత ఫ్రేమ్ వర్కును అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టినట్టు తెలిపారు. ఈ పరిశోధన, ఆటోమేటెడ్ చర్మ క్యాన్సర్ నిర్ధారణలో ఎదురయ్యే క్లాస్ అసమతుల్యత, మల్టీ-క్లాస్ వర్గీకరణ, మోడల్ ఆప్టిమైజేషన్, ఓవర్ ఫిట్టింగ్ వంటి అనేక కీలక సవాళ్లను పరిష్కరిస్తుందన్నారు. ఈ పరిశోధన ఇంకా, లెసియన్ సెగ్మెంటేషన్, క్లినికల్ డెసిషన్ సపోర్ట్ సిస్టమ్ (సీడీఎస్ఎస్)ను చేర్చిన ఒక --ఆప్టిమైజ్డ్ ఎన్ సెంబుల్ ఫ్రేమ్ వర్కును పరిచయం చేస్తుందన్నారు. ప్రతిపాదిత ఈ ఫ్రేమ్ వర్కు, కచ్చితమైన, నమ్మకమైన, పారదర్శకమైన రోగనిర్ధారణ మద్దతును అందించడానికి రూపొందించినట్టు తెలిపారు. ఇది చర్మ క్యాన్సర్ ను ముందుగానే గుర్తించడంలో ఆరోగ్య సంరక్షణ నిపుణులకు సహాయపడటానికి, రోగ నిర్ధారణలో ఉండే వైవిధ్యాలను తగ్గించడానికి, వైద్య విధానంలో విశ్వసనీయమైన ఏఐ వినియోగాన్ని ప్రోత్సహించడానికి గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని వివరించారు. డాక్టర్ శ్రీలక్ష్మి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎస్.మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆగస్టు 27న దేశవ్యాప్తంగాఖేలో ఇండియా డైలాగ్ లో భాగంగా ఖేల్ కి బాత్ పి.ఎం కె సాత్

**- వికసిత్ భారత్ యువ కనెక్ట్ -- స్పోర్ట్స్ ఎడిషన్"**




**మెదక్,ఆగస్టు,27,మెదక్ టుడే న్యూస్:**

యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యందేశవ్యాప్తంగా 1,600 ప్రాంతాల్లో 8 లక్షలకు పైగా యువతతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వర్చువల్ సంభాషణ నిర్వహించడం జరిగింది మెదక్ : ఆగస్టు 29న దేశవ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు మైభారత్ మేరా యువత భారత్ మెదక్ జిల్లా కార్యక్రమ అధికారి జి కిరణ్ కుమార్ తెలిపారు. దిగ్గజ హాకీ క్రీడాకారుడు, జాతీయ ఐకాన్ మేజర్ ధ్యాన్ చంద్ జీ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తారు. అయితే ఈ సంవత్సరం ప్రత్యేక కార్యక్రమాన్ని ఆగస్టు 27న స్థానిక తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల లో నిర్వహించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం జాతీయ క్రీడా దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తూ యువత భాగస్వామ్యం, క్రీడల అభివృద్ధి మరియు దేశ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా ఖేలో ఇండియా డైలాగ్ లో భాగంగా ఖేల్ కి బాత్ పి.ఎం కె సాత్ కార్యక్రమాన్ని నిర్వహించరాని తెలిపారు. దేశంలోని యువత, క్రీడాకారులు మరియు భారతదేశ భవిష్యత్తు తరాన్ని ఒకే వేదికపైకి తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. కార్యక్రమం కింద దేశంలోని ప్రతి జిల్లాలో రెండు కళాశాలల్లో ఖేలో ఇండియా డైలాగ్ లో భాగంగా ఖేల్ కి బాత్ పి.ఎం కె సాత్

కార్యక్రమాలను నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాల ద్వారా యువత క్రీడాకారులతో నేరుగా సంభాషించే అవకాశం లభించింది అని తెలిపారు. గత 12 సంవత్సరాల్లో గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశ క్రీడా వ్యవస్థలో వచ్చిన మార్పులను యువతకు తెలియజేయడంతో పాటు, వారి ఆలోచనలు, సూచనలు మరియు ఆకాంక్షలను తెలుసుకోవడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాలలో ఒకటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అత్యంత ప్రత్యేకమైన అంశంగా ఆగస్టు 27న గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు దేశవ్యాప్తంగా 1,600 ప్రాంతాల్లో ఉన్న 8 లక్షలకు పైగా యువతను ఉద్దేశించి వర్చువల్‌గా ప్రసంగించారు ఈ కార్యక్రమం ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువతను ఒకే జాతీయ వేదిక ద్వారా అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే అతిథులు, యువతీ యువకులందరూ ఉదయం 10:00 గంటలలోపు సంబంధిత వేదికలకు చేరుకోరుకుని ప్రధానమంత్రి ప్రసంగం విక్షించారు అనంతరం స్థానిక యువతతో పరస్పర చర్చలు మరియు భాగస్వామ్య కార్యక్రమాలు నిర్వహించిన్నట్లు తెలిపారు. ముఖ్యంగా మై భారత్ వాలంటీర్లు మరియు స్థానిక క్రీడాకారుల మధ్య ప్రత్యేక యువత పరస్పర చర్చా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. గత 12 సంవత్సరాల్లో భారతదేశ క్రీడా మౌలిక సదుపాయాల్లో వచ్చిన మార్పులు, క్రీడాకారులకు అందుతున్న అవకాశాలు మరియు దేశ క్రీడా వ్యవస్థ అభివృద్ధిపై చర్చించడం జరిగింది అని తెలిపారు. కార్యక్రమానికి స్థానిక డి. ఎస్. పి శ్రీ ప్రసన్న కుమార్ యువతను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు వారితో పరస్పర చర్చలో పాల్గొన్నారని తెలిపారు. అనంతరం సుమారు 15 నిమిషాల పాటు "యువ సంవాద్" కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువత తమ ఆలోచనలు, సూచనలు మరియు భారతదేశ క్రీడా రంగం, అలాగే వికసిత్ భారత్ భవిష్యత్తుపై తమ ఆకాంక్షలను పంచుకునే అవకాశం పొందుతారని డి. ఎస్. పి ప్రసన్న కుమార్ తెలిపారు. యువతి యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారని తెలిపారు. ఈ కార్యక్రమం లో
డి.ఎస్.పి ప్రసన్న కుమార్ గారు తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షల్ మహిళా డిగ్రీ కళాశాల మెదక్ ప్రిన్సిపాల్ గారు డాక్టర్ వి ఉమాదేవి, వైస్ ప్రిన్సిపల్ శరత్ దీపికగారు, బి విజయలక్ష్మి గారు
ఉమ్మడి మెదక్ జిల్లా కార్యక్రమ అధికారి జి. కిరణ్ కుమార్ఎన్ ఎస్ ఎస్ కార్యమ అధికారిని సువర్ణ ,స్పోర్ట్స్ పర్సన్ యాదగిరి సైక్లిస్ట్, పునమ్ రాజ్ పురోహిత్ మోడరేటర్ పాల్గొన్నారు.

# ఉద్యోగం తొలగించిన కధలని పేవీకాల్ వీరుడు

- దేవస్థానం నిభందనలు ఉల్లంఘించి ఆడియో రికార్డింగ్ చేసిన అధికారి
- భద్రాతాదికారి సర్వీసు రిము చేసిన వసతి గదిని ఖాళీ చేయని వైనం
- శ్రీశైలంలో మాజి భద్రతాధికారికి ఎవరి అండదండలు ఉన్నాయనే ఆరోపణలు





**శ్రీశైలం,ఆగస్టు,27,మెదక్ టుడే న్యూస్:**

శ్రీశైలం దేవస్థానం మాజి భద్రతాధికారి దేవస్థానం వసతి గృహంలో ఫెవికాల్ వీరుడు తరహాలో అతుక్కుని ఉన్నారనే కలకలం శ్రీశైలంలో హాట్ టాపిక్ మారింది దేవస్థానంలో సిఎస్ఓ గా భాద్యతలు చేస్తూ భద్రతను కాపాడాలసిన అధికారే దేవస్థానం గోప్యతను ప్రతిష్టతను తుంగలో తొక్కి దేవస్థానం నిభందనలు పాటించకుండా డిసిప్లైన్ కోటలు తాటారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి శ్రీశైలం దేవస్థానంలో రెండెండ్ల కాలం భద్రాతా అధికారిగా విధులు నిర్వహించేందుకు వచ్చిన చీప్ సెక్యూరిటీ ఆఫీషర్ పోలీసు అధికారులతో వివాదాలు పెట్టుకున్నారనే విమర్శలు వెల్లువెత్తాయి ఇటీవలి కాలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఆడియో కాల్ రికార్డింగ్ వివాదాలకు తావుచ్చిన సంగతి పాటకులకు విధితమే అయితే శ్రీశైలం దేవస్థానం నిభందనలు పాటాంచాలసిన భద్రాతాదికారి నిభందనలకు తూట్లు పొడుస్తూ పోలీసు అధికారులతో పోన్ కాల్ సంభాషణ రహస్యంగా రికార్డింగ్ చేసి దేవస్థానం ప్రతిస్టకు బంగం కలిగే విధంగా సోషల్ మీడియాలో ఆ ఆడియోను వైరల్ చేయడంపై దేవస్థానం అధికారులు ఈఓ శ్రీనివాసరావు దేవాదాయశాఖ ఉత్తర్వులు మేరకు భద్రతాధికారిని విధుల నుంచి తొలగించినప్పటికి చీప్ సెక్యూరిటీ ఆఫీసర్ మాత్రం ఉద్యోగంలో లేకపోయినా దేవస్థానం వసతి గదిని వదిలిపెట్టకుండా దేవస్థానం వసతి గదిని ఖాలి చేయకుండా ఫెవికల్ వీరుడు మాదిరిగా అతుక్కుని కూర్చున్నాడనే విమర్శలు వెల్లువెత్తాయి. శ్రీశైలం దేవస్థానంలో శని ఆది సోమవారాలలో భక్తులు అధికసంఖ్యలో శ్రీశైలం మల్లన్నను దర్శించుకునేందుకు వస్తుంటారు అయితే ఈ నేపథ్యంలో భక్తులకు వసతి గదులు దొరక తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో మాజి చీప్ సెక్యూరిటీ ఆఫీషర్ దేవస్థానం వసతి గదిని ఖాలి చేయకుండా శ్రీశైలం దేవస్థానం ఆదాయానికి గండికొడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి దేవస్థానం నియమ నిబంధనలు ప్రకారం ఉద్యోగములో లేకుండా సర్వీసు రిము చేసిన తరువాత మాజి ఉద్యోగిగా పరిగనిస్తారు. భద్రతాధికారి కూడ నిభందనలు తప్పనిసరిగా పాటించాలి అటువంటి అధికారి దేవస్థానంలోని గంగాసదన్ లో దేవస్థానం వసతి గదిని ఎలా వాడుకుంటారు అనే ప్రశ్నలు భక్తులలో పలు అనుమానాలు రెకెత్తిస్తున్నాయి గంగా సదన్ వసతి గదిని రోజుకు భక్తులకు రెంటికి ఇస్తే సుమారు ఎడువందల నుంచి ఎనిమిది వందల వరకు దేవస్థానానికి ఆదాయం వస్తుంది అలాంటిది భద్రాతాదికారి గత వారం రోజులుగా రుము కాలి చేయకుండా దేవస్థానం ఆదాయానికి గండి కొడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి.
శ్రీశైలం దేవస్థానం భద్రాతాదికారిగా విధుల నుంచి సిఎస్ఓ ను తొలగిస్తూ ఉత్తర్వులు జారి అయిన మరు క్షనమే ఆ ధికారి నుంచి అఫీషల్ గా ఆ ధికారి వాడే వాహనం దేవస్థానం అధికారులు స్వాదీనం చేసుకున్నారు. కాని ఆ అధికారి నివసిస్తున్న వసతి గదిని దేవస్థానం అధికారులు ఖాలి చేయించి స్వాదీనం చేసుకోకపోవడంలో ఆంతర్యమేమిటని పలువురు భక్తులు విమర్శిస్తున్నారు ఏది ఏమైనప్పటికీ దేవస్థానం ఆదాయానికి గండిపడకుండా చూడాలసిన బాద్యత అధికారులపై ఎంతైన ఉందని భక్తులు ఆరోపిస్తున్నారు.

# పీజేఆర్ కాలనీలో శివలింగ ప్రతిష్ఠాపనోత్సవం: హాజరైన నల రవీందర్ రెడ్డి, మన్నే రవీందర్, ఎర్రోళ్ల పాండు

**అమీన్‌పూర్, ఆగస్టు 27:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**




పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని పీజేఆర్ కాలనీలో శ్రీ బ్రహ్మ సూత్ర మరకత శివలింగం, నవగ్రహాలు మరియు నాగదేవత విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి మహాదేవ్ రెడ్డి ఆధ్వర్యంలో, కాలనీవాసుల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ వార్డు మెంబర్ నల రవీందర్ రెడ్డి, ప్రముఖ నాయకులు మన్నే రవీందర్, ఎర్రోళ్ల పాండు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి మహాదేవ్ రెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం నాయకులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా ఇంతటి సుందరమైన ఆలయాన్ని నిర్మించి, ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించిన మహాదేవ్ రెడ్డిని, కాలనీవాసులను ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సోదర భావానికి ప్రతీక రాఖీ పండుగ.

**జిల్లా ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు.**

**మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్**



రాఖీ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోదర,సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు, అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను ప్రతి కుటుంబం ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..